క్లుప్తంగా

ఉపాధ్యాయులకు నోటీసులు

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: స్పౌజ్ ఆప్షన్ లను దుర్వినియోగం చేసినట్లు ఇద్దరు ఉపాధ్యాయులపై ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో అధికారులు చర్యలు చేపట్టారు. ఈమేరకు వారు జీఓ నెంబర్ 5 తప్పుగా వినియోగించినట్లు అధికారులు నిర్ధారించినట్లు ఎంఈఓ జయశ్రీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు వారికి షోకాజ్ నోటీసులు ఇస్తున్నట్లు తెలిపారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

దేవరకద్ర: మండల కేంద్రంలోని ప్రసిద్ధి చెందిన ఈశ్వర వీరప్పయ్యస్వామి ఆలయాల సముదాయంలో సోమవారం ప్రత్యేకపూజలు నిర్వహించారు. పట్టణానికి చెందిన కొండ లక్ష్మీ, శాంతికుమార్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో భక్తులందరికీ అన్నదానం చేశారు. కార్యక్రమంలో దేవస్థాన కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కళాశాలల ఏర్పాటుకు డిమాండ్

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: పాలమూరు యూనివర్సిటీలో లా, ఇంజినీరింగ్ కళాశాలల ఏర్పాటుకు వెంటనే జీఓ ఇవ్వాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు పీయూలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నాయకులు భరత్‌బాబు, పీయూ జేఏసీ చైర్మన్ రాము మాట్లాడారు. పీయూలో కొత్త కళాశాలల ఏర్పాటుకు సంబంధించి గతంలో నిరాహార దీక్షలు చేపట్టామని తెలిపారు. ప్రభుత్వం స్పందించి కళాశాలలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిందన్నారు. కానీ ఇప్పటికీ ఎటువంటి జీఓలు ఇవ్వలేదన్నారు. ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని కోరారు. రాందేవ్, జగదీష్, రఘు, హరి, దినకర్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన విద్యార్థులు

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: పాలమూరు యూనివర్సిటీలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు 'ఏక్ పేడ్ మాకే నామ్‌పే' పేరుతో సోమవారం మొక్కలు నాటారు. ఈ సందర్భం ఎన్ఎస్ఎస్ అధికారి అర్జున్ మాట్లాడారు. విద్యార్థులు పర్యావరణ పరిరక్షణకు పాటు పడాలని సూచించారు. మొక్కలను పెంచితేనే కాలుష్య నివారణ సాధ్యమవుతుందని అన్నారు.

జడ్చర్లను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం

రాజాపూర్: జడ్చర్ల నియోజకవర్గాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 40 మందికి స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో కల్యాణలక్ష్మి చెక్కులను అందజేసిన సందర్భంగా మాట్లాడారు. తహసీల్దార్ విద్యాసాగర్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ భరత్, నాయకులు శ్రీనివాస్‌నాయక్, కృష్ణయ్య, నరహరి, విక్రంరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా దేవన్నసాగర్



దేవరకద్ర: మండల కేంద్రానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు దేవన్నసాగర్‌ను రాష్ట్రస్థాయి పదవి వరించింది. సోమవారం హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో దేవన్నసాగర్‌ను బీసీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు అందజేశారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఈమేరకు ఆయనను సన్మానించి అభినందించారు.

అక్రమాలపై చర్యలు తీసుకోవాలి

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: ప్రభుత్వం పేదలకు నాణ్యమైన విద్య అందించేందుకు తీసుకువచ్చిన బెస్టు అవేలబుల్ స్కీంలో అక్రమాలు జరుగుతున్నాయని నాయకులు అన్నారు. విద్యార్థులకు నిబంధనల ప్రకారం దక్కాల్సినవి ఏవీ అందడం లేదన్నారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సోమవారం ప్రజావాణిలో తెలంగాణ గ్రాడ్యుయేషన్, బంజారా గిరిజన సమాఖ్య ఆధ్వర్యంలో కలెక్టర్ విజయేందిరకు వినతిపత్రం అందజేశారు. అడ్మిషన్లు, బిల్లులు తదితరాల విషయంలో కమీషన్లు తీసుకుంటున్నారని ఆరోపించారు. జిల్లా ఎస్ఎఫ్ఐ కార్యదర్శి ప్రశాంత్, గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ నాయకుడు భరత్, స్వేరోస్ పీయూ నాయకుడు రూప్‌సింగ్ పాల్గొన్నారు.

స్పౌజ్ బాధితులకు న్యాయం చేయండి

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న స్పౌజ్ బాధితులకు న్యాయం చేయాలని కోరుతూ టీపీసీసీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్‌రెడ్డికి నాయకులు జిల్లా కేంద్రంలోని ఆయన నివాసం వద్ద వినతిపత్రం అందజేశారు. చాలా మంది ఉపాధ్యాయులు జోన్ల పరిధి దాటిపోయి కుటుంబానికి దూరంగా విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రయాణాలు చేయలేక అనారోగ్యం పాలవుతున్నారని వాపోయారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. స్పౌజ్ ఫోరం అధ్యక్షుడు వివేక్, శోభ, సురేష్, సిద్దయ్య, రవీందర్‌రెడ్డి, కిష్టారెడ్డి పాల్గొన్నారు.

మహానేతకు ఘననివాళి

- వైఎస్సార్ సేవలను గుర్తుచేసుకున్న ఎమ్మెల్యేలు, నాయకులు



జిల్లాకేంద్రంలో వైఎస్సార్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి తదితరులు

సాక్షి నెట్‌వర్క్: జిల్లావ్యాప్తంగా సోమవారం ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

■ పేద ప్రజల గుండెల్లో వైఎస్ రాజశేఖరరెడ్డి చిరస్థాయిగా నిలిచారని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో సోమవారం ఆయన జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు అందించిన మహానాయకుడని కొనియాడారు. మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, నాయకులు వినోద్‌కుమార్, చంద్రకుమార్‌గౌడ్, ఎన్‌పీ.వెంకటేశ్, సీజే బెనహర్, సిరాజ్‌ఖాద్రీ, జహీర్ అఖ్తర్, బెక్కరి అనిత, కృష్ణయ్య, లక్ష్మణ్‌యాదవ్, అజ్మత్‌అలీ, రాములుయాదవ్, అబ్దుల్ హక్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

■ దేవరకద్ర పాత బస్టాండ్ సమీపంలో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఆయన ముఖ్యమంత్రిగా తెలుగు నేలపై చెరగని ముద్ర వేశారని ఎమ్మెల్యే అన్నారు. ఆయన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. కార్యక్రమంలో టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ లక్ష్మీకాంత్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అంజిల్‌రెడ్డి, కొకుంట్ల మండల అధ్యక్షుడు రాఘవేందర్‌రెడ్డి, నాయకులు కోన రాజశేఖర్, గోవర్ధన్, కొండ శ్రీనివాస్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, నర్సింహారెడ్డి, నర్వ శ్రీనివాస్‌రెడ్డి, వర్మ, వీరారెడ్డి, జవహర్, బొజ్జన్నగౌడ్, చంద్రమౌళి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు. భూత్పూర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు వెంకట్ నర్సింహారెడ్డి, అడ్డాకుల మాజీ వైస్ ఎంపీపీ రాచాల రాధిక, నాయకులు పాల్గొన్నారు.



శాఖాపూర్‌లో..

■ వైఎస్ రాజశేఖరరెడ్డి స్ఫూర్తి ప్రదాతగా అని ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి అన్నారు. సోమవారం జడ్చర్ల క్రాస్ రోడ్‌లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి ఘనంగా నివాళి అర్పించారు. మాజీ ఎంపీపీ నిత్యానందం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అశోక్ యాదవ్, మాజీజెడ్పీటీసీ రబ్బానీ, నాయకులు మినాజ్, ప్రీతం, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

■ అడ్డాకుల మండలంలోని శాఖాపూర్ నిర్వహించిన వేడుకల్లో నాయకులు లక్ష్మీనారాయణ, రాంరెడ్డి, రామకృష్ణ, సత్యనారాయణ, పర్వతరాజ్, ఆంజనేయులు, చెన్నకేశవులు, జహంగీర్, కాంతయ్య, నర్సిములుగౌడ్, కుపేందర్‌గౌడ్, తిరుపతయ్య, రాములు తదితరులు ఉన్నారు.

■ నవాబుపేట పరిధిలో నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధానకార్యదర్శి బంగ్లరవి, నాయకులు రాజేష్, శ్రీను, రాజశేఖర్, అశోక్, శ్రీహరి, రవి, రమేష్‌గౌడ్, నర్సింహ, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

■ మహమ్మదాబాద్, గండేడ్ మండలాల పరిధిలో వేడుకల్లో నాయకులు చిన్నయ్య, ఆశన్నగౌడ్, నర్సింలు, భీమయ్య, పులీందర్‌రెడ్డి, రవీందర్, వెంకటయ్య, నారాయణ తదితరులు పాల్గొన్నారు.



జడ్చర్లలో నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి, నాయకులు



దేవరకద్రలో వైఎస్సార్‌కు నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

రుణాలు లేనట్లేనా..?



రాయపల్లి సమావేశం నిర్వహించుకుంటున్న మహిళా సంఘం సభ్యులు

- ఎన్‌పీఏ ఉందని మహిళా సంఘాలకు మొండిచేయి
- అన్ని సంఘాలకు శ్రీనిధి రుణాలు ఇవ్వాలంటున్న మహిళలు

రాజాపూర్: మండల పరిధిలోని మహిళా సంఘాలకు శ్రీనిధి రుణాల మంజూరు అందని ద్రాక్షగా మారింది. ఎన్‌పీఏ ఉందని, ఇతర సాకులు చూపిస్తూ మొండిచేయి చూపిస్తున్నారు. మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీల ద్వారా రుణాలు ఇప్పించి.. వారు యూనిట్‌లను ఏర్పాటు చేసుకొని స్వశక్తితో ఎదగాలనే ప్రభుత్వాల ఆలోచన బాగానే ఉన్నా క్షేత్రస్థాయి అమలులో లోపాలు కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నాయి. రాజాపూర్ మండలంలో మొత్తం 24 గ్రామపంచాయతీల్లో 540 మహిళా సంఘాలు, 24 గ్రామ సంఘాలు ఉన్నాయి. బ్యాంకులో సంఘాల జమతో పాటు తీసుకున్న అప్పులను ప్రతి నెలా క్రమం తప్పకుండా చెల్లించిన సంఘాలకు రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షల వరకు ఎలాంటి ష్యూరిటీ లేకుండా బ్యాంకులు రుణాలు ఇస్తాయి. వీటితో పాటు గతంలో సంఘాలకు శ్రీనిధి రుణాలను కూడా ఇచ్చేవారు. సభ్యులకు సోలార్ యూనిట్‌లు, పాడి ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకలు, నాటుకోళ్ల పెంపకం కోసం శ్రీనిధి రుణాలు ఇవ్వాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు ఉన్నా.. ఎక్కడా అమలు కావడం లేదు.

ఎన్‌పీఏ ఉందనే సాకుతో..

గతంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో మండలంలోని కొన్ని గ్రామాల్లో శ్రీనిధి రుణాలు ఇచ్చారు. కానీ కొంతమంది సకాలంలో చెల్లించలేదన్న కారణంతో.. గ్రామంలో ఒక్క సంఘం డీఫాల్ట్ అయినా మిగతా అన్ని సంఘాలకు రుణాలు ఇవ్వడంలేదు. ప్రస్తుతం రాజాపూర్ మండలంలోని 24 గ్రామ పంచాయతీల్లో 540 సంఘాలు ఉంటే కేవలం తిరుమలాపూర్, చెన్నవెల్లి గ్రామాలకు మాత్రమే శ్రీనిధి రుణాలకు అర్హత ఉందని ఐకేపీ అధికారులు అంటున్నారు. రాజాపూర్ ఐకేపీ వారు మాత్రం శ్రీనిధికి సంబంధించి తమకు ఎటువంటి సంబంధం లేదని అంటుండటంతో మహిళా సంఘాల సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే రుణం కోసం అన్ని పత్రాలు సమర్పించినా.. ఐకేపీకి మూడు నుంచి ఐదు శాతం వరకు చెల్లిస్తేనే సంబంధిత అధికారి లోన్‌ఫాంపై సంతకం చేస్తారని లేనిచో.. సంతకం చేసేందుకు ఇబ్బందులు పెడతారని వాపోతున్నారు.

రెగ్యులర్‌గా చెల్లించినా..



గ్రామంలోని సంఘాల సభ్యులు తీసుకున్న శ్రీనిధి రుణాలను వడ్డీతో సహా చెల్లించారు. కానీ ఒక్క సంఘంలో ఒకరు చెల్లించకపోవడంతో మా అందరికి శ్రీనిధి లోన్ ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారు. ఇది సరైంది కాదు. అర్హులైన ప్రతి ఒక్కరికి శ్రీనిధిలోన్స్ ఇవ్వాలి. అంతేకాకుండా గతంలో తీసుకున్న శ్రీనిధి రుణాలను చెల్లించిన వారి పేర్లు ఇంకా బాకీ ఉన్నట్లు రికార్డుల్లో చూపిస్తున్నాయి. దానికి సంఘాల సభ్యులను బాధ్యులను చేయకూడదు.

– మాధవి, మహిళా సంఘం సభ్యురాలు, రాయపల్లి గ్రామం

కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేసినా..



మహిళా సంఘాల సభ్యులకు డైరీలోన్ ఇస్తామంటే ఐకేపీ కార్యాలయం, అధికారుల చుట్టూ రెండు నెలలుగా ప్రదక్షిణలు చేసినా ఫలితం లేకపోయింది. రాజాపూర్ ఎస్‌బీఐ బ్యాంకులో 1.40 లక్షలు రుణం ఇస్తే పాడి ఆవులు తెచ్చుకున్నా. పాలను ప్రభుత్వానికి అనుబంధంగా ఉన్న విజయడైరీకి పోస్తున్నాం. ప్రతినెలా పాల బిల్లు పడితే నేరుగా బ్యాంకులో మా అకౌంట్ నుంచి అప్పు ఖాతాకు జమ అయ్యేలా చేసుకున్నాం. ఐకేపీ వారు రుణాలు ఇస్తామని చుట్టూ తిప్పుకోవడం కరెక్టు కాదు.

– మంజుల, పాడిరైతు, రాయపల్లి గ్రామం

మండప నిర్మాణానికి శంకుస్థాపన



పూజలు చేస్తున్న మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌కుమార్ గౌడ్ తదితరులు

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: రానున్న బోనాల పండుగను దృష్టిలో ఉంచుకుని స్థానిక కోయిల్‌కొండ ఎక్స్ రోడ్డులోని పోచమ్మ దేవాలయం వద్ద మండప నిర్మాణానికి సోమవారం మున్సిపల్ చైర్మన్ ఎ.ఆనంద్‌కుమార్‌గౌడ్ శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో 33, 34వ వార్డు కౌన్సిలర్లు మునీరొద్దీన్, కోట్ల నర్సింహులు, కాంగ్రెస్ నాయకుడు ఎన్.పి. వెంకటేశ్, స్థానికులు సురేందర్, చిన్న రాములు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేశాం

భూత్పూర్: పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నియోజకవర్గ అభివృద్ధికి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఆధ్వర్యంలో ఎంతగానో కృషి చేశామని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. సోమవారం అన్నాసాగర్‌లోని స్వగృహంలో నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన జెడ్పీటీసీ మాజీ సభ్యులు, మాజీ ఎంపీపీలు, ఎంపీటీసీ మాజీ సభ్యులు, మాజీ కోఆప్షన్ సభ్యులను ఆయన సత్కరించారు. భూత్పూర్ మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ నరేష్ గౌడ్, నాయకులు నారాయణ గౌడ్, నర్సింహులు గౌడ్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



మాజీ ప్రజాప్రతినిధులతో మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి


లయన్స్ క్లబ్ సేవలు చిరస్మరణీయం

స్టేషన్ మహబూబ్‌నగర్: లయన్స్ క్లబ్ సేవలు చిరస్మరణీయమని రాష్ట్ర పోలీస్ హౌజింగ్ కార్పొరేషన్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో జరిగిన లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రజలకు సేవ చేసే భాగ్యం అందరికి దొరకదని, తాను లయన్స్ క్లబ్‌లో 20 ఏళ్లుగా ఉంటూ పలు సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. మెడికల్ క్యాంపులు నిర్వహించి నిరుపేదలకు సేవలు చేయాలన్నారు. లయన్స్ క్లబ్ సభ్యులు నిస్వార్థంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడంపై హర్షం వ్యక్తం చేశారు. లయన్స్ క్లబ్ సభ్యులు ఏ కార్యక్రమాలు నిర్వహించినా తాను ముందుంటానని తెలిపారు. ప్రతి ఒక్కరూ సేవాభావాన్ని అలవర్చుకోవాలని కోరారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా బాలరాజు, ప్రధాన కార్యదర్శిగా గిరిధర్‌రెడ్డితోపాటు ఇతర సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం వారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో లయన్ నటరాజ్, లయన్ మృత్యుంజయ, లయన్ అశోక్‌యాదవ్, ప్రసాద్, రమణయ్య, తిరుపతిరెడ్డి, బాబుల్‌రెడ్డి, అశ్వినిచంద్రశేఖర్, అశోక్‌కుమార్, రాజుచారి, రామేశ్వర్‌రెడ్డి, అనంత చంద్రప్రకాశ్, వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



సభ్యులను సన్మానించిన ప్రతినిధులు

ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంఈఓ మంజులాదేవి

మిడ్జిల్: మండల కేంద్రంతో పాటుగా బోయిన్‌పల్లి, కొత్తపల్లి పాఠశాలలను సోమవారం ఎంఈఓ మంజులాదేవి పరిశీలించారు. ప్రార్థన సమయానికి పాఠశాలకు వెళ్లారు. ఉపాధ్యాయులు అందరు తప్పకుండా సమయపాలన పాటించాలని సూచించారు. అనంతరం తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడారు. ఆమె వెంట కాంప్లెక్స్ హెచ్ఎం సరస్వతి, తదితరులు ఉన్నారు.

ఇథనాల్ కంపెనీ రద్దు చేయాలని డిమాండ్

చిన్నచింతకుంట: చిత్తనూర్ ఇథనాల్ కంపెనీని వెంటనే రద్దు చేయాలని పర్దిపురం ప్రజలు డిమాండ్ చేశారు. సోమవారం తహసీల్దార్ సి.కృష్ణయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు గ్రామస్తులు రాజు, కృష్ణయ్య, రాములు తదితరులు మాట్లాడారు. పేట జిల్లా మరికల్ మండలం చిత్తనూర్ సమీపంలో ఏర్పాటు చేసిన ఇథనాల్ కంపెనీ నుంచి నిత్యం దుర్వాసన వస్తోందని వాపోయారు. దీంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ గ్రామంతో పాటు మండలంలోని సీతరాంపేట, దమగ్నాపురం, నెల్లికొండి, ముచ్చింతల ప్రజలు సైతం అవస్థలు పడుతున్నారని వాపోయారు. అధికారులు స్పందించాలని కోరారు.



వినతిపత్రం అందజేస్తున్న పర్దిపురం గ్రామస్తులు

ఇసుక టిప్పర్లు స్వాధీనం

రాజాపూర్: అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తుండగా రెండు టిప్పర్లను సోమవారం తెల్లవారు జామున స్వాధీనం చేసుకున్నట్లు రాజాపూర్ ఎస్ఐ రవి తెలిపారు. పెట్రోలింగ్ నిర్వహిస్తున్న తమ సిబ్బందికి ముదిరెడ్డిపల్లి నుంచి రాయపల్లికి వెళ్తున్న క్రమంలో టిప్పర్లు పట్టుబడ్డాయని వివరించారు. డ్రైవర్లను విచారించగా ఎలాంటి పత్రాలు లేవని సమాధానం చెప్పారని తెలిపారు. ఈ మేరకు టిప్పర్లను స్వాధీనం చేసుకుని రాజాపూర్ పోలీస్‌స్టేషన్‌కు తరలించామన్నారు. డ్రైవర్లపై కేసులు నమోదు చేసినట్లు వివరించారు.

పరామర్శ

చిన్నచింతకుంట: దమగ్నాపురంలో కాంగ్రెస్ కార్యకర్త బోయ రాము, అమ్మపురంలో ఎండీ గౌస్ అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి సోమవారం ఆయా గ్రామాలకు వెళ్లారు. మృతదేహాలపై పూలమాలలు ఉంచి నివాళి అర్పించారు. బాధిత కుటుంబాలను పరామర్శించారు. అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అండగా ఉండి వారిని ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

ఆర్మ్‌స్ట్రాంగ్ కేసును సీబీఐకి అప్పగించాలి

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): తమిళనాడు బీఎస్పీ అధ్యక్షుడు ఆర్మ్‌స్ట్రాంగ్ హత్య కేసును సీబీఐకు అప్పగించాలని ప్రగతి శీల సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షుడు సునీల్‌కుష్వాహా, రాష్ట్ర అధ్యక్షుడు మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ సోమవారం ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ హత్యతో రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ లేదని అర్థం అవుతోందన్నారు. నిందితులను చట్టపరంగా శిక్షించాలని కోరారు.

పాముకాటుకు గురైన రైతు

గండేడ్: చెలిమిల్లకి చెందిన రైతు అంజయ్య సోమవారం తన పొలంలో పని చేస్తుండగా మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో పాముకాటుకు గురయ్యారు. కాటు వేసిన పామును రక్త పింజరిగా గుర్తించి దాన్ని అక్కడే చంపివేశారు. రైతు విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలియజేయడంతో 108కు సమాచారం అందించారు. వెంటనే అక్కడికి చేరుకున్న సిబ్బంది అంబులెన్స్‌లో అతడిని మహబూబ్‌నగర్ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి నిలకడగా ఉన్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు.

ప్రతిమొక్కను సంరక్షించుకోవాలి

భూత్పూర్: నాటిన ప్రతి మొక్కను సంరక్షించుకోవాలని ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి అన్నారు. సోమవారం తాటిపర్తి శివారులో వన మహోత్సవం పురస్కరించుకుని టీకుల గుట్ట వద్ద మొక్కలను నాటారు. అనంతరం పాఠశాల విద్యార్థులతో కలిసి ఫొటో దిగారు. చదువులో రాణించాలని సూచించారు. మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్ గౌడ్, వైస్ చైర్మన్ కెంద్యాల శ్రీనివాస్, మాజీ ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి, ఏడీఏ యశ్వంత్‌రావు, ఎంపీడీఓ ప్రభాకర్ చారి, ఎంపీఓ శ్రీదేవి, ఏఓ మురళీధర్, కమిషనర్ సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ధరణి సమస్యలకు త్వరలో పరిష్కారం

భూత్పూర్: ధరణిలో పెండింగ్‌లో ఉన్న సమస్యలు త్వరలో పూర్తి చేయనున్నట్లు తహసీల్దార్ పి. రాజు తెలిపారు. సోమవారం భూత్పూర్‌లో సమీపంలో ఉన్న వ్యవసాయ పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ధరణిలో 233 దరఖాస్తులు పెండింగ్‌లో ఉండగా.. 200లకు పైగా వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించామన్నారు. ఉన్నతాధికారులకు నివేదికలు పంపించినట్లు వివరించారు. తహసీల్దార్ వెంట ఆర్ఐ వెంకటేష్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



రికార్డును పరిశీలిస్తున్న తహసీల్దార్ పి. రాజు

పాఠశాలల బలోపేతానికి సహకరించాలి



బ్యాగులు, నోట్‌పుస్తకాలు అందుకున్న విద్యార్థులు

నవాబుపేట: ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం కృషిచేస్తోందని.. అదేవిధంగా దాతలు సైతం ముందుకు వచ్చి సహకారం అందించాలని మండల విద్యాశాఖ అధికారి రాజునాయక్ అన్నారు. సోమవారం లోకిరేవు ప్రాథమిక పాఠశాలలో ఆశజ్యోతి ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు నోట్ బుక్స్, బాగ్యులు, షూస్ అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఏటా విద్యార్థులకు చేయుతనిస్తున్న ఫౌండేషన్‌ను అభినందించారు. వీరిని ఆదర్శంగా తీసుకుని ప్రతి గ్రామంలో సేవ సంస్థలు ముందుకు రావాల్సిన అవసరం ఉందని అన్నారు. కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు ఆనంద్, సీఆర్‌పీ జనార్దన్, హెచ్ఎం వెంకట్‌రెడ్డి, ప్రకాష్ తదితరులు ఉన్నారు.

విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నాం..

అడ్డాకుల: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే వారి నిరుపేదల విద్యాభివృద్ధికి తమవంతు కృషి చేస్తున్నట్లు స్నేహ చికెన్ ఎగుమతుల పరిశ్రమ నిర్వాహకుడు వి.రామేశ్వర్‌రెడ్డి తెలిపారు. అడ్డాకుల, జానంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు సోమవారం స్నేహ ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ రాంరెడ్డి సహకారంతో 420 స్కూల్ బ్యాగులు, 10 వేల నోటు పుస్తకాలను అందజేశారు. హెచ్ఎంలు జ్యోతి, రాములు, ఉపాధ్యాయులు నారాయణ, అరవింద్, రాజ్‌కుమార్, మంజుల తదితరులు ఉన్నారు.



అడ్డాకులలో..

ధ్యానం ప్రతీ ఇంటికి చేరాలి

నారాయణపేట రూరల్: ధ్యానం చేయడం వల్ల కలిగే లాభాలను ప్రతి ఇంటికి చేర్చాలని శ్రీరామ చంద్ర మిషన్ జిల్లా కో ఆర్డినేటర్ గద్దె ఆంజనేయులు కోరారు. స్థానిక శ్రీసాయి హనుమాన్ ఆలయంలో శ్రీసాయి విజయకాలనీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో రెండు రోజులుగా నిర్వహించిన ఉచిత ధ్యాన (మెడిటేషన్) శిబిరంలో పాల్గొని శిక్షణ పొందిన కోఆర్డినేటర్లకు సోమవారం గుర్తింపుకార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిత్యం ప్రతి ఒక్కరూ ధ్యానం చేయడం వల్ల మానసిక ప్రశాంతత లభించి ఆరోగ్యకరంగా తయారవుతారన్నారు. ధ్యానం చేయడం వల్ల కలిగే ఉపయోగాలు, చేసే విధానం ప్రతి ఒక్కరికీ తెలియచేయాలని కోరారు. అన్ని వయస్సుల వారు ప్రతీ రోజు గంట పాటు ధ్యానం చేయాలన్నారు. ఆరోగ్యంతో పాటు వివేకం, విజ్ఞానం పెంపొందిచబడుతాయన్నారు. అనంతరం ఆయనను శాలువాతో సన్మానించి, మొక్కను బహుకరించారు. కార్యక్రమంలో గందె ఉమాకాంత్, డాక్టర్ మధన్ మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.



అంజనేయులును సన్మానిస్తున్న కో ఆర్డినేటర్లు